# ద్రావిడ విశ్వవిద్యాలయం టీచింగ్ స్టాఫ్ క్వార్టరస్‌కు ఇంటర్నెట్ సదుపాయం

**తేది: 02.01.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఇంటర్నెట్ సదుపాయ కల్పనలో భాగంగా సోమవారం టీచింగ్ స్టాఫ్ క్వార్టరస్‌కు ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య. ఇ.సత్యనారాయణ వర్శిటీలోని 'బి' క్వార్టరస్ నందు ఏర్పాటు చేసిన ఇంటర్నెట్ సదుపాయాన్ని ప్రారంభించారు. దీని ద్వారా విశ్వవిద్యాలయ క్వార్టరస్‌లో ఉన్న బోధనా సిబ్బంది కార్యాలయ పని వేళల్లోనే కాక మిగిలిన సమయాల్లో క్వార్టరస్‌లో పరిశోధనలు చేయడానికి వీలుగా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ మొత్తానికి, విద్యార్థినీ విద్యార్థులకు కూడా ఉచితంగా వై-ఫై సదుపాయాన్ని కల్పించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపిరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పెంచలయ్య, ఆచార్య శారద, నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, డీఈ భాస్కర్, ఏఈ సత్యనారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



